ANDHRAJYOTHI

ఆంధ్రజ్యోతి

Rangareddy

రంగారెడ్డి

శుక్రవారం 11-2-2011 16 పేజీలు

# నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాం

యాచారం: నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించనున్నట్లు పీపుల్స్ ట్రీవెంచర్స్ అధినేత సంతోష్ పర్లేకర్ చెప్పారు. రూరల్ టెక్నాలజీ మేళాను మరింత విస్తరించాలని చెప్పారు.

యాచారంలో 60 మందికిపైగా శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఒంగోలు తదితర ప్రాంతాల్లో టోల్ గేట్ ఆపరేటర్లుగా అవకాశం కల్పించిన సందర్భంగా బుధవారం సాయంత్రం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యాచారంలో ఇప్పటికే సుమారు 400 మందికి ఆయా రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధికల్పించామన్నారు.

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ, తగు సహకారం అందిస్తే మరింత మందికి ఉపాధి చూపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాచారం ఇన్‌చార్జి శంకర్, పీ.కె.నారాయణ్ తదితరులున్నారు.